# सूर्य ग्रहण विवरण

**मद्विद्ये मदभीष्ठ कल्पलतिके मांपाहि ललितांबिके**

**द्दक्तुल्यतां सिध्धेस्तैरिह पर्वधर्मनय सत्कार्‌यादिकं त्वादिशेत्**

**जय जय शंकर हर हर शंकर कांची शंकर कामकोटि शंकर**



कामाक्षी करुणारूपं कामकोटि जगद्गुरुम् चिन्मूर्तिं कलयेचित्ते शंकराचार्यमव्ययम्
अपारकरुणासिन्धुं ज्ञानदं शान्तरूपिणम् श्रीचंन्द्रशेखरगुरुं प्रणमामि मुदा न्वहम्
परित्यज्या मौनं वटाधः स्थितिं च व्रजन् भारतस्य प्रदेशात् प्रदेशम्
मधुस्यन्दिवाचा जनान् धर्ममार्गे नयन् श्रीजयेन्द्रो गुरुर्भाति चित्ते
नमामः शंङ्करान्वाख्यविजयेन्द्रसरस्वतूम् श्रीगुरुं शिष्टमार्गानुनेतरं सन्मतिप्रदम्



## కంకణాకార సూర్యగ్రహణ నిర్ణయము- 26-12-2019 గురువారం

స్వస్తిశ్రీ వికారి నామ సం॥ మర్గశిర బ॥ ౩౦ గురువారం దివి.26-12-19 మూల నక్షత్ర సంచార సమయే కేతుగ్రస్త కంకణాకార సూర్య గ్రహణం.

హైద్రాబాద్ ప్రాంతమునకు సూర్యోదయము ఉ॥ 6-44 ని॥

హైద్రాబాద్ ప్రాంతమునకు గ్రహణ స్పర్శాకాలం **ఉ॥ 08 గం॥ 08 ని॥ 00 సె॥**

హైద్రాబాద్ ప్రాంతమునకు గ్రహణ మధ్య కాలం **ఉ॥ 09 గం॥ 30 ని॥ 35 సె॥**

హైద్రాబాద్ ప్రాంతమునకు గ్రహణ మోక్షకాలం **ఉ॥ 11 గం॥ 10 ని॥ 32 సె॥**

గ్రహణ ఆద్యన్త పుణ్యకాలం 3 గంటల 02 ని॥ల 32 సె॥

**ఈ గ్రహణం భారతదేశముతో పాటు ఆసియా, ఆస్ట్రేలియా,సింగపూర్, శ్రీలంక, ఆఫ్రికా మొదలగు ప్రాంతములయందు కూడా కనిపించును.**

శ్లో॥ యస్య త్రిజన్మ నక్షత్రే గ్రస్యతే శశి భాస్కరౌ ! తజ్జాతానాం భవేత్పీడా యేజనాః శాంతివర్జితాః !

ఫలం ః- ఈ గ్రహణం మూల నక్షత్రము యందు సంభవించుటచే మూల, అశ్విని, మఖ నక్షత్రముల వారు, ధనస్సు రాశి వారు ఈ గ్రహణం చూడరాదు. గ్రహణానంతరము లేదా మరునాడు గ్రహణశాన్తి చేసుకోవలయును.

శ్లో॥ కాశ్మీరకాన్ కోసలకాన్ సుపుండ్రాన్ మృగాంశ్చహన్యాదపరాంతకశ్చ !
యే సోమపాస్తాంశ్చ నిహంతి సౌమ్యే సువృష్టి కృత్ క్షేమ సుభిక్షకృచ్చ !!

ఈ గ్రహణం మార్గశిర మాసమందు ధనస్సు రాశిలలో మూల నక్షత్రంలో గురువారంరోజున గురుడు, బుధుడు అస్తంగతులై ఉన్నప్పుడు, షడ్గ్రహ కూటమిలో ఈ గ్రహణము వచ్చుట వలన కాశ్మీర్, అయోధ్య, కేరళ, ఉత్తర, పశ్చిమ ప్రాంతీయులకు, యజ్ఞయాగాది క్రతువులు చేయువారికి, మంత్రులకు, వైద్యులకు, ప్రముఖవ్యాపారస్థులకు, రక్షకదళమువారికి, ఇనుము కర్మాగారములవారికి, పండితులకు, రాజులకు, సరయూ నదీతీరవాసులకు, సింధూనదీ వాసులకు ప్రముఖ ప్రజా పరిపాలకులకు, మంత్రులకు ఆరోగ్య భంగములు, ధననష్టములు జరుగుట, రస, ధాతు వస్తువులకు, భోజన పదార్థములకు, వస్త్రములకు ధరలధికమగును. నదీతీర వాసులకు, పర్వత ప్రాంతవాసులకు ఇబ్బందులు ఏర్పడుట, మతవాదములు పెరుగుట, సాధువులకు ఇబ్బందులు ఏర్పడుట, దక్షిణ దేశములకు శుభము చేకూరుట జరుగును.

**నిత్యభోజన ప్రత్యాబ్దికముల విషయము ః**

సూర్యగ్రహేతు నాశ్నీయాత్ పూర్వం యామ చతుష్టయమ్ !

నిత్య భోజన ప్రత్యాబ్దికాదులు ముందురోజు రాత్రి 7 గం॥ లోపు ఏర్పరుచుకోవలయును. సాధకులు, మంత్రోపాసకులు ముందురోజు రాత్రి నుండి ఉపవాస దీక్షతో ఉండవలయును. గ్రహణ మోక్షకాల అనంతరం నిత్య భోజన ప్రత్యాబ్దికములు ఏర్పాటుచేసుకోవలయును. విధవాస్త్రీ స్వకర్తృకమైన శ్రాద్ధమును మాత్రము మరునాడు ఆచరించవలయును.




विद्वत् कृपाभिलाषी
यल्. सुब्रह्मय्य सिद्धान्ती
9963732303,9550017546,9866839560

# सूर्य ग्रहण विवरण

मद्विद्ये मदभीष्ठ कल्पलतिके मांपाहि ललितांबिके

हृत्कुल्यतां सिध्धेस्तैरिह पर्वधर्मनय सत्कार्‍यादिकं त्वादिशेत्

जय जय शंकर हर हर शंकर कांची शंकर कामकोटि शंकर



कामाक्षी करुणारूपं कामकोटि जगद्गुरुम् चिन्मूर्तिं कलयेचित्ते शंकराचार्यमव्ययम्
अपारकरुणासिन्धुं ज्ञानदं शान्तरूपिणम् श्रीचंन्द्रशेखरगुरुं प्रणमामि मुदा न्वहम्
परित्यज्या मौनं वटाधः स्थितिं च व्रजन् भारतस्य प्रदेशात् प्रदेशम्
मधुस्यन्दिवाचा जनान् धर्ममार्गे नयन् श्रीजयेन्द्रो गुरुर्भाति चित्ते
नमामः शंङ्करान्वाख्यविजयेन्द्रसरस्वतूम् श्रीगुरुं शिष्टमार्गानुनेतरं सन्मतिप्रदम्



## కంకణాకార సూర్యగ్రహణ నిర్ణయము- 26-12-2019 గురువారం

## ముఖ్య ప్రాంతములకు కంకణాకార సూర్యగ్రహణ సమయ నిర్ణయము

| ప్రాంతం | గ్రహణ స్పర్శ | గ్రహణ మధ్య | గ్రహణ మోక్ష | ఆద్యన్త పుణ్యకాలం |
|---|---|---|---|---|
| హైద్రాబాద్ | ఉ.8-08-00 | ఉ.9-30-35 | ఉ.11-10-35 | 03-02-32 |
| విజయవాడ | ఉ.8-10-03 | ఉ.9-34-48 | ఉ.11-17-30 | 03-07-27 |
| రాజమండ్రి | ఉ.8-11-39 | ఉ.9-37-07 | ఉ.11-20-25 | 03-08-46 |
| కాకినాడ | ఉ.8-12-11 | ఉ.9-38-06 | ఉ.11-21-53 | 03-09-42 |
| వైజాగ్ | ఉ.8-13-53 | ఉ.9-40-10 | ఉ.11-24-02 | 03-10-09 |
| తిరుపతి | ఉ.8-08-05 | ఉ.9-33-01 | ఉ.11-16-26 | 03-08-21 |
| కాంచీపురం | ఉ.8-08-21 | ఉ.9-33-47 | ఉ.11-18-01 | 03-09-40 |
| బెంగుళూరు | ఉ.8-06-24 | ఉ.9-29-45 | ఉ.11-11-21 | 03-04-57 |
| కర్నూలు | ఉ.8-07-09 | ఉ.9-30-00 | ఉ.11-10-38 | 03-03-29 |
| వరంగల్ | ఉ.8-09-31 | ఉ.9-32-42 | ఉ.11-13-09 | 03-03-38 |
| నిజామాబాద్ | ఉ.8-08-19 | ఉ.9-29-55 | ఉ.11-08-24 | 03-00-05 |
| ముంబాయి | ఉ.8-04-01 | ఉ.9-21-42 | ఉ.10-55-03 | 02-51-02 |
| ఢిల్లి | ఉ.8-17-01 | ఉ.9-30-52 | ఉ.10-57-07 | 02-40-06 |
| కలకత్త | ఉ.8-27-00 | ఉ.9-52-40 | ఉ.11-32-36 | 03-05-36 |

### దేవాలయేషు పూజావిధిః

అథ వక్ష్యే విశేషేణ గ్రహణస్యార్చనం శృణు । ...... ఏవమాదిషు కాలేషు శివం పూజయేత్తతః...... కారణాగమం

గ్రహణ సమయములలో దేవాలయములు మూయవలయునా అనే ప్రశ్న చాలాకాలముగా పెద్దలు కొంతమంది అడుగుతున్నారు, నిజానికి దేవాలయములు మూయమని ఎక్కడా ప్రమాణవచనములు కనబడటం లేదు, పై పెచ్చు ఆ సమయంలో విశేషముగా అర్చనాదులు చెప్పబడినవి, కారణాగమమందు గ్రహణకాల పూజా విధి అను అధ్యాయంలో గ్రహణ సమయంలో ఈశ్వరునికి చేయవలసిన విశేష అర్చనా విధానములను చెప్పినారు.

గ్రహణే వర్తమానేతు స్నాపయేత్పురుషోత్తమమ్ । ...... గ్రహణే భగవత్సేవా సర్వాశుభవినాశినీ ॥......

ఉపరాగేపి కుర్యాద్వై ఉత్సవేవభ్రు వైఖానసాగమం. ప్రకీర్ణాధ్యాయము (21/108-132)

ఉపరాగోత్సవే స్నానం విష్ఠరే యానగేపిచ । ..... తిలచూర్ణం ముద్గదళం పృథుకం వా నివేదయేత్ ॥......

శ్రీప్రశ్న సంహిత. (50/350-351)

వైఖానస పాంచరాత్రాగమముల యందు కూడా గ్రహణ సమయంలో గ్రహణ నిమిత్త ఉత్సవాదులు మానరాదని చేయకపోతే దోషమని చెప్పబడినది, అటులనే గ్రహణ సమయమున పరమాత్మకు శర్కరను నివేదన చేయవలయునని చెప్పబడి ఉన్నది. కాళహస్తి శ్రీరంగం మొదలగు కొన్నిదేవాలయములే గ్రహణ సమయములలో ఆరాధనలు చేయుచున్నారు, మన తెలుగునాట పూర్వమునుండీ పెద్దల మాటగా తక్కిన దేవాలయాదులలో అర్చనాదులు చేయడం లేదు, కాని అలా చేయకూడదు అనుటకు ప్రమాణ వచనములు మాత్రము ఎక్కడ వెతికినా కనపడటము లేదు. దేవాలయములు మూయమని మాత్రం శాస్త్ర సమ్మతము కాదు. ఉన్నచో ప్రమాణములు పెద్దలు తెలిపిన తెలుసుకోగలవాడను.

विद्वत् कृपाभिलाषी

यल्. सुब्रह्मण्य सिद्धान्ती



# सूर्य ग्रहण विवरण

**मद्विद्ये मदभीष्ठ कल्पलतिके मांपाहि ललितांबिके**

**द्दत्कुल्यतां सिध्धेस्तैरिह पर्वधर्मनय सत्कार्यादिकं त्वादिशेत्**

**जय जय शंकर हर हर शंकर कांची शंकर कामकोटि शंकर**





कामाक्षी करुणारूपं कामकोटि जगद्गुरुम् चिन्मूर्तिं कलयेचित्ते शंकराचार्यमव्ययम्
अपारकरुणासिन्धुं ज्ञानदं शान्तरूपिणम् श्रीचंन्द्रशेखरगुरुं प्रणमामि मुदा न्वहम्
परित्यज्या मौनं वटाधः स्थितिं च व्रजन् भारतस्य प्रदेशात् प्रदेशम्
मधुस्यन्दिवाचा जनान् धर्ममार्गे नयन् श्रीजयेन्द्रो गुरुर्भाति चित्ते
नमामः शंङ्करान्वाख्यविजयेन्द्रसरस्वतूम् श्रीगुरुं शिष्टमार्गानुनेतरं सन्मतिप्रदम्

## కంకణాకార సూర్యగ్రహణ నిర్ణయము- 26-12-2019 గురువారం

## కంకణాకార సూర్యగ్రహణ శాన్తి వివరణ

స్వస్తిశ్రీ వికారి నామ సం॥ మర్గశిర బ॥ ౩౦ గురువారం దివి.26-12-19 మూల నక్షత్ర సంచార సమయే కేతుగ్రస్త కంకణాకార సూర్య గ్రహణం.

శ్లో॥ యస్య త్రిజన్మ నక్షత్రే గ్రస్యతే శశి భాస్కరౌ ! తజ్జాతానాం భవేత్పీడా యేజనాః శాంతివర్జితాః !

శ్లో॥ జన్మ సప్త అష్టరిఫాంక దశమస్థే నిశాకరే ! దృష్టోరిష్టః ప్రదోరాహుః జన్మాఋక్షే నిధనేపిచ !

ఫలం ః- ఈ గ్రహణం మూల నక్షత్రము యందు సంభవించుటచే మూల, అశ్విని, మఖ నక్షత్రముల వారు, ధనస్సు రాశి వారు ఈ గ్రహణం చూడరాదు.

ధనస్సు, మకర, మిథున, కర్కాటక, వృషభ, కన్య రాశులవారు మూల, అశ్విని, మఖ నక్షత్రముల వారు శాంతి జరుపుకోవలయునని శాస్త్రవచనము.

దోష శాన్తి కై గ్రహణము పూర్తి అయిన తరువాత లేదా తెల్లవారిన తరువాత ఉదయము ఎటువంటి ఆహారము తీసుకోకుండా కింది వాటిలో ఏ ఒక్క విధానము పాటించినా సంపూర్ణముగా దోషనివృత్తి కలుగును అని శాస్త్రవచనము.

అన్నింటినీ పాటించిన వారికి "అధికస్య అధికం ఫలం"

జన్మరాశ్యాది......స్థాన కేతుగ్రస్త కంకణాకార సూర్యగ్రహణ సంభవిత సంపూర్ణ దోష నివృత్యర్థం యధాశక్తి కల్పోక్త ప్రకారేణ బింబదానం కరిష్యే ! అని సంకల్పించి

శ్లో॥ తమోమయ మహాభీమ సోమసూర్య విమర్దన ! హేమతారా ప్రదానేన మమ శాన్తి ప్రదోభవ !!

శ్లో॥ విధుంతుద నమస్తుభ్యం సింహికానందనాచ్యుత ! దానేనానేన నాగస్య రక్షమాం వేధజాద్భయాత్ !!

శ్లో॥ సింహికేయ మహావీర సోమసూర్య నిరోధక ! మద్రాశి జనితం శూల పాపమాశు వినాశయ !!

అను మంత్రముచే గ్రహణానంతరం బంగారు లోహముతో (శక్తి లేనిచో వెండి, రాగిలోహములతో) తయారుచేసిన రవి,చంద్ర, నాగ ప్రతిమలను నెయ్యి, నువ్వులు, బియ్యం, ఎరుపు, నీలి వస్త్రములు, ఇత్తడి పాత్ర, దక్షిణ సహితముగా బ్రాహ్మణునికి దానమివ్వవలయును. తద్వారా దోషనివృత్తి కలుగును. పై విధముగా చేయు అవకాశము లేనివారు పారే నదియందు కొబ్బరిబోండము & రాగి లోహము & ఎర్రని వస్త్రములను స్వయముగా సభక్తికముగా వేయవలయును. తద్వారా దోషనివృత్తి కలుగును. పై విధముగా చేయు అవకాశము లేనివారు పుష్యమి, ఉత్తరాభాద్ర, అనూరాధ నక్షత్రములలో జన్మించిన వారికెవరికైనా వారిచేతులతో స్వయముగా అన్నము పెట్టడము వలన దోషనివృత్తి కలుగును. పై విధముగా చేయు అవకాశము లేనివారు పేదలకు వారిచేతులతో స్వయముగా తీపి పదార్థము & అన్నము పెట్టడము వలన దోషనివృత్తి కలుగును. ఈ విధముగా కూడా చేయు అవకాశము లేనివారు ఉసిరిక వృక్షమును & మేడి వృక్షమును నాటడము స్వయముగా సభక్తికముగా చేయవలయును. తద్వారా దోషనివృత్తి కలుగును. గ్రహణానంతరం ప్రతి ఒక్కరు మేడి వృక్షమును గాని, ఉసిరిక వృక్షమును గాని దర్శించవలయును. దీని ద్వారా గ్రహణంలో సంపాదించిన పుణ్యం ద్విగుణీకృతం అగును.




विद्वत् कृपाभिलाषी
यल्. सुब्रह्मण्य सिद्धान्ती
9963732303,9550017546,9866839560

# सूर्य ग्रहण विवरण

**मद्विद्ये मदभीष्ठ कल्पलतिके मांपाहि ललितांबिके**

**द्त्कुल्यतां सिध्धेस्तैरिह पर्वधर्मनय सत्कार्यादिकं त्वादिशेत्**

**जय जय शंकर हर हर शंकर कांची शंकर कामकोटि शंकर**



कामाक्षी करुणारूपं कामकोटि जगद्गुरुम् चिन्मूर्तिं कलयेचित्ते शंकराचार्यमव्ययम्
अपारकरुणासिन्धुं ज्ञानदं शान्तरूपिणम् श्रीचंन्द्रशेखरगुरुं प्रणमामि मुदा न्वहम्
परित्यज्या मौनं वटाधः स्थितिं च व्रजन् भारतस्य प्रदेशात् प्रदेशम्
मधुस्यन्दिवाचा जनान् धर्ममार्गे नयन् श्रीजयेन्द्रो गुरुर्भाति चित्ते
नमामः शंङ्करान्वाख्यविजयेन्द्रसरस्वतूम् श्रीगुरुं शिष्टमार्गानुनेतरं सन्मतिप्रदम्



## సూర్యగ్రహణ స్నానసంకల్పః

అపవిత్రః పవిత్రో వా.....శుచిః ॥

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం । ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥**

**మానసం వాచికం పాపం కర్మణా సముపార్జితం । శ్రీరామస్మరణేనైవ వ్యపోహతి న సంశయః ॥**

**శ్రీరామ రామ రామ ॥**

**తిథిర్విష్ణుస్తథా వారో నక్షత్రం విష్ణురేవ చ యోగశ్చ కరణం చైవ సర్వం విష్ణుమయం జగత్ ॥**

శ్రీగోవింద గోవింద గోవింద ॥

ఆచమ్య.... ప్రాణానాయమ్య. ఓం భూః....భూర్భువస్సువరోం ॥ మమోపాత్త .....శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ॥

అద్య శ్రీ భగవతః మహాపురుషస్య విష్ణోః ఆజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే అష్టావింశతితమే కలియుగే ప్రథమే పాదే జంబూద్వీపే భారతవర్షే భరతఖండే మేరోః దక్షిణేదిగ్భాగే శాలివాహన శకాబ్దే అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టిసంవత్సరాణాం మధ్యే వికారి-నామ సంవత్సరే దక్షిణాయణే హేమన్త ఋతౌ మార్గశిర మాసే కృష్ణపక్షే అమాయాం బృహస్పతివాసరే మూల నక్షత్రే, వృద్ధియోగ, నాగవకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం అనాది అవిద్యా వాసనయా ప్రవర్తమానే అస్మిన్ మహతి సంసారచక్రే విచిత్రాభిః కర్మగతిభిః విచిత్రాసు యోనిషు పునః పునః అనేకధా జనిత్వా కేనాపి పుణ్యకర్మవిశేషేణ ఇదానీంతన మానుష్యే ద్విజజన్మవిశేషం ప్రాప్తవతః మమ జన్మాభ్యాసాత్ జన్మప్రభృతి ఏతత్ క్షణపర్యంతం బాల్యే వయసి కౌమారే యౌవనే వార్ధకే చ జాగ్రత్-స్వప్న సుషుప్తి-అవస్థాసు మనో-వాక్-కాయ-కర్మేంద్రియ- జ్ఞానేంద్రియ వ్యాపారైశ్చ సంభావితానాం ఇహ జన్మని జన్మాంతరే చ జ్ఞాన-అజ్ఞాన-కృతానాం మహాపాతకానాం, మహాపాతక అనుమంతృత్వాదీనాం సమపాతకానాం ఉపపాతకానాం, నిందిత ధనాదాన ఉపజీవన ఆదీనాం అపాత్రీకరణానాం, జాతి భ్రంశ కరాణాం విహితకర్మ-త్యాగాదీనాం జ్ఞానతః సకృత్కృతానాం, అజ్ఞానతః అసకృత్కృతానాం, అత్యంతాభ్యస్తానాం నిరంతరాభ్యస్తానాం చిరకాలాభ్యస్తానాం నవానాం నవవిధానాం బహూనాం బహువిధానాం సర్వేషాం పాపానాం సద్యః అపనోదనార్థం పుణ్యక్షేత్రే వినాయకాది సమస్తహరిహరదేవతాస్వామిసన్నిధౌ ఇష్టదేవతాకులదేవతా-క్షేత్రదేవతా-సన్నిధౌ చ సూర్యోపరాగ పుణ్యకాలే సమస్త పాపక్షయార్థం (సముద్రతీరే/ నదీతీరే తటాకతీరే అవకహ) స్నానమహం కరిష్యే ॥ అప ఉపస్పృశ్య ॥

**గంగా గంగేతి యో బ్రూయాద్యోజనానాం శతైరపి ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి ॥**

**గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి నర్మదే సింధుకావేరి జలే2 స్మిన్ సన్నిధిం కురు ॥**

**దుర్భోజన-దురాలాభ-దుష్ప్రతిగ్రహ-సంభవం । పాపం హర మమ క్షిప్రం సహ్యకన్యే నమోస్తు తే ॥**

**అతిక్రూర మహాకాయ కల్పాంత దహనోపమ । భైరవాయ నమస్తుభ్యం అనుజ్ఞాం దాతుమర్హసి ॥**

స్నాత్వా వస్త్రాన్ ధృత్వా కులాచారవత్ పుండ్రధారణం చ కృత్వా ॥

ఆచమ్య...... శుభతిథౌ... కేతుగ్రస్త సూర్యోపరాగ సమయే మంత్రమాలిన్య దోష నివృత్యర్థం యథాశక్తి మంత్ర జపం కరిష్యే ॥ జపం కుర్యాత్ ॥

विद्वत् कृपाभिलाषी
यल्. सुब्रह्मण्य सिद्धान्ती
9963732303,9550017546,9866839560



# सूर्य ग्रहण विवरण

**मद्विद्ये मदभीष्ठ कल्पलतिके मांपाहि ललितांबिके**

**हृत्कुल्यतां सिध्धेस्तैरिह पर्वधर्मनय सत्कार्यादिकं त्वादिशेत्**

**जय जय शंकर हर हर शंकर कांची शंकर कामकोटि शंकर**



कामाक्षी करुणारूपं कामकोटि जगद्गुरुम् चिन्मूर्तिं कलयेचित्ते शंकराचार्यमव्ययम्
अपारकरुणासिन्धुं ज्ञानदं शान्तरूपिणम् श्रीचंन्द्रशेखरगुरुं प्रणमामि मुदा न्वहम्
परित्यज्या मौनं वटाधः स्थितिं च व्रजन् भारतस्य प्रदेशात् प्रदेशम्
मधुस्यन्दिवाचा जनान् धर्ममार्गे नयन् श्रीजयेन्द्रो गुरुर्भाति चित्ते
नमामः शङ्करान्वाख्यविजयेन्द्रसरस्वतूम् श्रीगुरुं शिष्टमार्गानुनेतरं सन्मतिप्रदम्



## సూర్యగ్రహణ తర్పణసంకల్పః

అపవిత్రః పవిత్రోవా.... పుణ్యతిథౌ... (ప్రాచీనావీతి) గోత్రాణాం..... పుణ్యతిథౌ...

సూర్యోపరాగ పుణ్యకాలే సూర్యోపరాగ పుణ్యకాల – శ్రాద్ధ ప్రత్యామ్నాయం తిలతర్పణం కరిష్యే ॥

## సూర్యగ్రహణ పీడా పరిహార శ్లోకాః

ఇంద్రోనలో దండధరశ్చ ఋక్షః ప్రచేతసో వాయుకుబేర ఈశాః ।

మజ్జన్మ ఋక్షే మమ రాశి సంస్థే సూర్యోపరాగం శమయంతు సర్వే ॥

యోసౌ వజ్రధరో దేవః ఆదిత్యానాం ప్రభుర్మతః । సూర్యగ్రహోపరాగోత్థ గ్రహపీడాం వ్యపోహతు ॥

ముఖం యః సర్వదేవానాం సప్తార్చిరమితద్యుతిః । సూర్యోపరాగ సంభూతాం అగ్నిః పీడాం వ్యపోహతు ।

యోసౌ దండధరో దేవః యమో మహిషవాహనః । సూర్యగ్రహోపరాగోత్థ గ్రహపీడాం వ్యపోహతు ॥

రక్షోగణాధిపః సాక్షాత్ ప్రలయానలసన్నిభః । కరాలో నిర్ఋతిః సూర్యగ్రహపీడాం వ్యపోహతు ।

నాగపాశధరో దేవో నిత్యం మకరవాహనః । సలిలాధిపతిః సూర్యగ్రపీడాం వ్యపోహతు ॥

ప్రాణరూపో హి లోకానాం సదా కృష్ణమృగప్రియః । వాయు: సూర్యోపరాగోత్థాం గ్రహపీడాం వ్యపోహతు ॥

యోసౌ నిధిపతిర్దేవః ఖడ్గశూలధరో వరః । సూర్యోపరాగ సంభూతాం కలుషం మే వ్యపోహతు ॥

యోసౌ శూలధరో రుద్రః పినాకీ వృషవాహనః । సూర్యగ్రహోపరాగోత్థ గ్రహపీడాం వ్యపోహతు ॥

యోసావిందుధరో దేవః శంకరో వృషవాహనః । సూర్యోపరాగపాపాని స నాశయతు శంకరః ॥

త్రైలోక్యే యాని భూతాని స్థావరాణి చరాణి చ । బ్రహ్మవిష్ణ్వర్కరుద్రాశ్చదహంతు మమ పాతకం ॥

## సూర్యగ్రహణ పీడా పరిహార బింబదాన సంకల్పః

అపవిత్రః పవిత్రోవా.... శుభతిథౌ ॥ మమ జన్మరాశ్యాది......స్థాన కేతుగ్రస్త కంకణాకార సూర్యగ్రహణ సంభవిత సంపూర్ణ దోష నివృత్యర్థం యధాశక్తి కల్పోక్త ప్రకారేణ బింబదానం కరిష్యే ! అని సంకల్పించి

శ్లో॥ తమోమయ మహాభీమ సోమసూర్య విమర్దన ! హేమతారా ప్రదానేన మమ శాన్తి ప్రదోభవ !!

శ్లో॥ విధుంతుద నమస్తుభ్యం సింహికానందనాచ్యుత ! దానేనానేన నాగస్య రక్షమాం వేధజాద్భయాత్ !!

శ్లో॥ సింహికేయ మహావీర సోమసూర్య నిరోధక ! మద్రాశి జనితం శూల పాపమాశు వినాశయ !!

అను మంత్రముచే గ్రహణానంతరం బంగారు లోహముతో (శక్తి లేనిచో వెండి, రాగిలోహములతో) తయారుచేసిన రవి,చంద్ర, నాగ ప్రతిమలను నెయ్యి, నువ్వులు, బియ్యం, ఎరుపు, నీలి వస్త్రములు, ఇత్తడి పాత్ర, దక్షిణ సహితముగా బ్రాహ్మణునికి దానమివ్వవలయును. తద్వారా దోషనివృత్తి కలుగును. పై విధముగా చేయు అవకాశము లేనివారు పారే నదియందు కొబ్బరిబోండము & రాగి లోహము & ఎర్రని వస్త్రములను స్వయముగా సభక్తికముగా వేయవలయును. తద్వారా దోషనివృత్తి కలుగును. పై విధముగా చేయు అవకాశము లేనివారు పుష్యమి, ఉత్తరాభాద్ర, అనూరాధ నక్షత్రములలో జన్మించిన వారికెవరికైనా వారిచేతులతో స్వయముగా అన్నము పెట్టడము వలన దోషనివృత్తి కలుగును. పై విధముగా చేయు అవకాశము లేనివారు పేదలకు వారిచేతులతో స్వయముగా తీపి పదార్థము & అన్నము పెట్టడము వలన దోషనివృత్తి కలుగును. ఈ విధముగా కూడా చేయు అవకాశము లేనివారు ఉసిరిక వృక్షమును & మేడి వృక్షమును నాటడము స్వయముగా సభక్తికముగా చేయవలయును. తద్వారా దోషనివృత్తి కలుగును. గ్రహణానంతరం ప్రతి ఒక్కరు మేడి వృక్షమును గాని, ఉసిరిక వృక్షమును గాని దర్శించవలయును. దీని ద్వారా గ్రహణంలో సంపాదించిన పుణ్యం ద్విగుణీకృతం అగును.

विद्वत् कृपाभिलाषी
यल्. सुब्रह्मण्य सिद्धान्ती



## सूर्य ग्रहण विवरण

मद्विद्ये मदभीष्ट कल्पलतिके मांपाहि ललितांबिके

इत्कुल्यतां सिध्येस्तैरिह पर्वधर्मनय सत्कार्यादिकं त्वादिशेत्

जय जय शंकर हर हर शंकर कांची शंकर कामकोटि शंकर



कामाक्षी करुणारूपं कामकोटि जगद्गुरुम् चिन्मूर्तिं कलयेचित्ते शंकराचार्यमव्ययम्
अपारकरुणासिन्धुं ज्ञानदं शान्तरूपिणम् श्रीचंन्द्रशेखरगुरुं प्रणमामि मुदा न्वहम्
परित्यज्या मौनं वटाधः स्थितिं च व्रजन् भारतस्य प्रदेशात् प्रदेशम्
मधुस्यन्दिवाचा जनान् धर्ममार्गे नयन् श्रीजयेन्द्रो गुरुर्भाति चित्ते
नमामः शंङ्करान्वाख्यविजयेन्द्रसरस्वतूम् श्रीगुरुं शिष्टमार्गानुनेतरं सन्मतिप्रदम्



## గ్రహణ నియమములు

అమావాస్య పాడ్యమి తిథుల సంధియందు **సూర్యగ్రహణం**, పౌర్ణమి పాడ్యమి తిథుల సంధియందు **చంద్రగ్రహణం** సంభవించును. రాత్రియందు సూర్యగ్రహణం పగటి చంద్రగ్రహణం ఆచరణ యోగ్యం కానిది. **మేఘాచ్ఛాదితమై కనిపించకున్ననూ ఆచరణ యోగ్యమే. సందేహం కల్గిన శాస్త్రమును సరిచూసుకొని ఆచరించవలయును. సర్వేషామేవ వర్ణానాం సూతకం రాహుదర్శనే । తావదేవ తతశ్శుద్ధిర్యావన్ముక్తిర్నవిద్యతే ॥** గ్రహణములు కల్గునపుడు సర్వవర్ణులకు సూతకం కలుగును. కనుక స్పర్శ ప్రారంభమనకు స్నానంచేసి ముక్తికాలం పూర్తికాగానే ముక్తిస్నానం చేయవలయును. ఈ గ్రహణ సమయమున వండిన పదార్థములు జలం, చల్ల పెరుగు పాలు భక్ష్య వస్తువులు వర్జనీయం, తిలలు ధర్భలు, వాటియందు ఉంచిన దోషం లేదు. సూర్య చంద్రగ్రహణములు ఎంత కాలమో చాక్షుష దర్శనం ఎప్పుడవునో అదియే మోక్షకాలం. **మేఘాది ప్రతిబంధకం కల్గినప్పుడు శాస్త్రమును ఆశ్రయించవలయును. సూర్యగ్రహణమునకు 4 యామములు చంద్ర గ్రహణమున 3 యామముల ముందు నుండి భుజింపకూడదు.(1 యామము- 3గంటలు)** శ్రాద్ధం నిత్యనైమిత్తికములలో సాయంత్రం రాత్రి సమయాలలో పెట్టకూడదు. కాని గ్రహణ సమయంలో హిరణ్య శ్రాద్ధము నిర్వర్తించవచ్చును.

**శ్లో॥ గ్రస్యమానే భవేత్స్నానం గ్రస్తే హోమోర్క చంద్రయోః !**
**మండలే ముచ్యమానేతు దానం ముక్తౌతు మజ్జనం !!**

గ్రహణస్పర్శా సమయంలో స్నానం, జపం, మధ్యకాలంలో హోమం, దేవతార్చనం,

శ్రాద్ధం విడుచుచుండగా బ్రాహ్మణపూజ దానాదులు ముక్తిస్నానం చేయుట ద్వారా అనంతకోటి ఫలితం పొందుదురు. గ్రహణ కాలంలో హిరణ్య శ్రాద్ధం చేయవలయును. శక్తి లేని పక్షములో అఖరికి తర్పణాదులు విడిచినను అనంతమైన పుణ్యప్రదం, గ్రహణ కాలమున మంత్రోపాసకులు బ్రహ్మోపదేశం తీసుకొన్నవారు, గాయత్రీ మంత్ర ఉపాసకులు తత్తన్మంత్రములను యధాశక్తిగా జపాదులు చేయవలయును. లేనిచో మంత్రమాలిన్య దోషము కలుగును. **దోష నివృత్తికై రాహు/కేతు గ్రస్త సోమో/సూర్యోపరాగ సమయే మంత్రమాలిన్య దోష నివృత్యర్థం యధాశక్తి (ఉపాసన) మంత్ర జపం కరిష్యే !.** అని సంకల్పించి జపం చేయవలయును.

**ఈ గ్రహణ కాలమున శయనించిన రోగం కల్గును. మైధునం చేసిన గ్రామ సూకర జన్మ వచ్చును. ఆదర్శావేక్షణం (అద్దం చూడటం) మొదలగు భోగములు కల్పించుకున్న కుష్టివ్యాధి కలుగును, భోజనం చేసిన నరకం సంప్రాప్తించును, గ్రహణ కాలమందు సర్వులు దైవ చింతనతో ఉండవలయును అని శాస్త్ర వచనం.**

ఈ గ్రహణ కాలమున సర్వజలములు నదులు వాపికూప తటాకాదులు గంగాజలంతో సమానం. **విప్రుడు బ్రహ్మతో, దైవజ్ఞుడు విష్ణువుతో, బ్రహ్మచారి సదాశివునితో సమానం. తృణప్రాయమైన దానం అనంత కోటి ఫలం ఇచ్చును**, ఈ గ్రహణ కాలమున గో, భూ మొదలగు 98 దానములలో ఏ దానం చేసిననూ మహా ఫలప్రదం. ఈ గ్రహణం జన్మ నక్షత్రం నామ నక్షత్రం జన్మరాశి పంచమరాశి సప్తమ రాశి దశమ, ద్వాదశ రాశుల యందు సంభవించిన వారు గ్రహణ శాంతి చేయించుకోవలయును. సువర్ణ సూర్య ప్రతిమను, రజిత చంద్ర ప్రతిమను రాగి సర్ప ప్రతిమను పూజ చేసి మూడింటితో పాటుగా యధాశక్తి ధన ధాన్యాదులు దానమివ్వవలెను. దీనిద్వారా మహా ఫలమగు పుణ్యం సంప్రాప్తం అగును. **గ్రహణానంతరం ప్రతి ఒక్కరు అశ్వత్థ వృక్షమును గాని, ఉసిరిక వృక్షమును గాని దర్శించవలయును. దీని ద్వారా గ్రహణంలో సంపాదించిన పుణ్యం ద్విగుణీకృతం అగును.**




विद्वत् कृपाभिलाषी

यल्. सुब्रह्मण्य सिद्धान्ती

9963732303,9550017546,9866839560